# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 15-06-2025 పేజీలు : 5




# నియోజకవర్గానికి మరో 1000 ఇండ్లు

- నిరుపేదలందరికీ ఇండ్లు అందిస్తాం..
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్

మరిపెడ,జూన్14(ప్రజాజ్యోతి)ః వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నియోజకవర్గానికి మరో 1000ఇండ్లు మంజూరు చేసిన హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.శనివారం ఆయన మరిపెడ మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. తొలుత వెంకటియతండాలో 14 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు పత్రాలు అందించి ఓ ఇంటికి భూమి పూజ చేయగా,అనంతరం యల్లంపేట పరిధిలోని లక్ష్మాతండాలో లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందించారు.అదే విధంగా మరిపెడ మునిసిపాలిటీలోని 9వ వార్డులో 8వ వార్డుకు చెందిన 12మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందించి రెండు ఇండ్లకు భూమి పూజ చేశారు.

మిగతా 4లో...

# ‘ప్రైవేట్’ దోపిడీ

## సంపాదనే ధ్యేయంగా ప్రైవేట్ విద్యాసంస్థల తీరు

**గత ఏడాది కంటే ఈ సారి ఫీజులు 20 శాతం పెంపు**

**అడ్మిషన్ ఫీజు రూ.1000 నుంచి రూ.3,500లకు**

**స్కూళ్లలో పాఠ్య, నోట్ పుస్తకాలు, షూ, టై, బెల్టుల విక్రయం**

**విద్యాశాఖ నిబంధనలు పాటించని యాజమాన్యాలు**



**వరంగల్ జూన్ 14:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 1,325 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మహబూబ్‌నగర్, వపపర్తి, నాగర్‌కర్నూల్, జో గుళాంబ గద్వాల, నాయయణపేట జిల్లా కేంద్రా లతో పాటు జడ్చర్ల, కల్వకుర్తి, అలంపూర్, అ చ్చంపేట, దేవరకద్ర, మక్తల్ తదితర పట్టణాల తో పాటు మండల కేంద్రాల్లో ప్రైవేట్ పాఠశాల లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. తమ పాఠశాల విద్యార్థులు ఇన్ని మార్కులు తెచ్చుకున్నారు.. అ న్ని మార్కులు తెచ్చుకున్నారంటూ విద్యార్థుల ఫొటోలు, మార్కులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశా రు. పట్టణాలు, గ్రామాల్లో రంగురంగుల ఫొటో లతో పెద్ద బ్యానర్లు ఏర్పాటు చేశారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఆయా పాఠ శాలల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులతో కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుం ది. కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఫీజులపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఏ ప్రైవేట్ పాఠశాలలోనూ తల్లిదండ్రుల కమిటీ లను ఏర్పాటు చేయలేదు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యాజమాన్యాలే ఫీజుల ను నిర్ణయిస్తున్నాయి. అలాగే ఈ ఏడాది అడ్మి షన్, ట్యూషన్‌తో పాటు, పుస్తకాలు, యూనిఫా మ్స్, షూ, టై, బెల్టు తదితరాల పేరుతో గత ఏ డాది కంటే 20 శాతం ఫీజులు పెంచాయి. అడ్మి షన్ ఫీజు గత ఏడాది రూ.1000 ఉంటే, ఈ ఏ డాది పాఠశాల స్థాయిని బట్టి రూ. 2000 నుం చి రూ. 3500 వరకు పెంచాయి. పుస్తకాల ధర లు కూడా గణనీయంగా పెంచేశాయి. ఎల్‌కేజీ, యూకేజీ, ఒకటి, రెండు, మూడవ తరగతుల పుస్తకాలకు రూ.4,500 నుంచి రూ.6,500 వసూ లు చేస్తున్నారు. నాలుగు, ఐదు తరగతులకు రూ.5000 నుంచి రూ.7,500 తీసుకుంటున్నారు. 6 నుంచి 9వ తరగతి వరకు రూ.8,500, పదవ తరగతి పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌కు రూ. 9,500 నుంచి రూ.11,000 వరకు వసూలు చే స్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్య, నోట్ పుస్తకాలు, షూ, టై, బెల్టులు విక్రయించొద్దని వి ద్యాశాఖ నిబంధనలున్నాయి. కానీ ఈ నిబంధ నను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. యథేచ్ఛగా వాటిని విక్రయిస్తూ విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి వేలాది రూపాయలు దండు కుంటున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థు లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకో వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కమిటీల ను ఏర్పాటు చేయలేదు. విద్యార్థుల తల్లిదం డ్రులతో సమావేశాలు కూడా నిర్వహించ డం లేదు. ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలతో డీఈవోలు, ఎంఈవోలు సమావేశం కూడా నిర్వహించ లేదు. కనీసం ఎంత ఫీ జులు వసూలు చేస్తున్నారో తెలుసుకు నేందుకు పాఠశాలలను తనిఖీ చేసిన దాఖ లాలు కూడా లేవన్న విమర్శలున్నాయి.

## మంచి విత్తనాలతోనే అధిక దిగుబడి

**హుజూరాబాద్, జూన్ 14** వానాకాలంలో అధిక దిగుబడి సాధించాలంటే మంచి విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలి. వాతావ రణం, నేల స్వభావాన్ని బట్టి విత్తనాలను నాటాలి. వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే చీడపీడలు, తెగుళ్లు ఆశించడం వల్ల పంట నష్టం జరుగుతుంది. దీన్ని గమనించి రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి. ఎరువుల దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా బిల్లును తీసుకోవాలి. విత్తనాల్లో ఏమైనా సమస్యలుంటే వ్యవసాయాధి కారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది.



# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ జూన్ 14 (ప్రజాజ్యోతి):** నెక్కొండ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని నెక్కొండ పట్టణంలో మరియు గ్రామాలలో భూమి పూజ చేసి ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు.

మిగతా 4లో...

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



సంగెం,జూన్14(ప్రజాజ్యోతి):బీఆరెస్ పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నా రు.శనివారం రోజున మండలంలోని నర్సానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లింగాల కుమారస్వామి తల్లి ఐలమ్మ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఐలమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా బీఆర్ఎస్ తండా(పల్లారుగూడ) గ్రామంలో మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు గుగులోతు వెంకట్రాం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా వెంకట్రాం మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు పోగొట్టుకున్న బిఆర్ఎస్ నాయకులు గుగులోతు బాలాజీని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేద్దాం..ప్రాణ దాతలమవుదాం

**బ్లడ్ డొనేషన్ మోటివేటర్ కోడిమాల శ్రీనివాసరావు**

**వరంగల్ సిటీ,జూన్14(ప్రజాజ్యోతి):**



ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛంద రక్తదానంపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి లైవ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సెక్రటరీ, బ్లడ్ డొనేషన్ మోటివేటర్ మరియు రక్తదాత (48వ సార్లు ఓ నెగిటివ్) అయిన కొడిమాల శ్రీనివాసరావు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి, సామాజిక సేవకు ఒక చిహ్నమని తెలిపారు. దీనివల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారము అవుతామని, రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి హాని లేదని పైగా మనకు కొత్త కణాలు వచ్చి యాక్టివ్ గా ఎనర్జిటిక్ గా ఉంటామని అన్నారు. దీంతో పాటు వివిధ రకాల బిపి, హెచ్ఐవి, మలేరియా, హెపటైటిస్ బి తదితర టెస్టులు ఉచితంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఆత్మ సంతృప్తి కలిగి ఉత్సాహంగా ఉంటామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని కనీసం సంవత్సరానికి ఒక్కసారి (బర్త్డే, మ్యారేజ్ డే లేక ఏదైనా ఒక మంచి సందర్భంగా) రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత స్పందించి రక్తదానం చేయాలని దీని ఉపయోగాలను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి ఎక్కువ మంది రక్తదానం చేసే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ రక్తం దొరకక చనిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నవ్య శ్రీ, మిన్ను, దేవిశ్రీప్రసాద్, సాత్విక్, సాకేత్, చిరంజీవి, హేమంత్ మరియు వరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు**



వెంకటాపురం,జూన్ 14 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలం స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు మండలంలోని ద్విచక్ర వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్విచక్ర వాహనదారులు ఆదివారం నుండి వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,లేనిచో అట్టి వాహనాలను సీజ్ చేసి ఫైన్ విధించ బడుతుందని తెలిపారు.అదేవిధంగా వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలు డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్...

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి,14,ప్రజా జ్యోతి:యువత చదువుతోపాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటేశ్వర పల్లి,సన్నూరు, పెరికేడు,విద్యానగర్ తండా గ్రామాలలోని యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. క్రీడలతో శరీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు.క్రీడలలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరు చదువు తో పాటు క్రీడలలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, గజవెల్లి ప్రసాద్, చందు రాము,సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మణ్, జాటోత్ అనిల్, ప్రవీన్,మాజీ సర్పంచ్ నలమాష సారయ్య, గూబ ఎల్లయ్య, చిన్నాల రాజబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో దళారీల ఇష్టారాజ్యం

**బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**



**టేకుమట్ల జూన్ 14 ప్రజాజ్యోతి న్యూస్:**
మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్,జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులను అందల మెక్కిస్తూ వారు చెప్పిన వారికే ఇండ్లను మంజూరు చేస్తూ గ్రామంలో లేని వారికి, ఇండ్లు ఉన్నవారికి కూడా ఇండ్లను మంజూరు చేస్తున్నారని అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ నిజమైన నిరుపేదలను ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా గుర్తించకుండా చేస్తున్న అధికార పార్టీ నాయకులు వారితో కుమ్మక్కైఅవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో,కలెక్టరేట్ ముందు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులయ్యే పేదలతో ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్,భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్,ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులను ఇసుక కాంట్రాక్టర్లు మోసం చేస్తే ఊరుకోం

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్**

**వెంకటాపురం,జూన్ 14 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోగల బహుజన బిడ్డలను ఇక్కడ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్లు మోసంచేస్తే ఊరుకోబోమని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ అన్నారు.శనివారం ఆలుబాక గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నగూడెం ఇసుక సొసైటీని హస్తగతం చేసుకొని వ్యాపారం నడిపిస్తున్న కాంట్రాక్టర్ ఆలుబాక గ్రామ నివాసి అయిన బొల్లె సతీష్ కు చేసిన అన్యాయంపై బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెంకటాపురం మండల కమిటీతో కలిసి సతీష్ సాగుభూమి వద్దకు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ..గిరిజనుల అభివృద్ధి కొరకు నిర్వహించే గిరిజన సొసైటీ ద్వారా ఇసుక వ్యాపారం ఆధిపత్య కులాల చేతికి ఎలా వెళ్ళిందని,ఈ ప్రాంతంలో వారికి హక్కులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.రామచంద్రాపురం గ్రామానికి చెందిన చెరుకూరి జగదీష్ అను వ్యక్తి బహుజన బిడ్డ అయిన బొల్లె సతీష్ కు చెందిన ఎకరం భూమిని,సంబంధిత పత్రాలను తీసుకొని ఆ భూమిలో ఇసుకతో నింపిన అనంతరం భూమిగల వ్యక్తి డబ్బులు అడుగితే ఎదురు తిరగటం సరికాదన్నారు.సతీష్ కు గల భూమి మూడు సంవత్సరాల వరకు సాగుకు పనికి రాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే అధికార పార్టీలో గల పెద్దల పేర్లు చెబుతూ నువ్వు ఏమి చేసుకుంటావో చేసుకోమనటం ఆధిపత్య అధికార మదంతో కూడిన చర్యగా ఆయన పరిగణించారు.వెంటనే సతీష్ పొలంలో పోసిన ఇసుకను



ఖాళీచేసి ఆ భూమిని ఆసామికి అప్పగించాలని అన్నారు.ఒప్పందం ప్రకారం తనకు రావలసిన డబ్బులు అడిగితే తెలంగాణ మంత్రి ఆయన సీతక్కములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్,సీతక్క కుమారుడు ధనసరి సూర్య పేరును వాడుతూ బహుజనులను మోసం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ ప్రభుత్వ పెద్దలే ఇటువంటి చర్యలకు కారకులైతే బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదని,కచ్చితంగా బాధితుల తరపున ప్రజలను ఏకం చేసి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి సతీష్ కు జరిగిన అన్యాయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు,వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి,భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా ప్రతినిధి జనగం కేశవరావు,వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్ర ప్రసాద్,కార్యవర్గ సభ్యులు నేత్రానందు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల కుక్కల బీభత్సం గణపురం ప్రజల ప్రాణాలకు గండం

**ఆదుకునే వారు ఎవరు అని ఎదురుచూస్తున్న ప్రజలు**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 14:** గణపురం మండల కేంద్రంలో కోతులు కుక్కలు సృష్టిస్తున్న ఉధృతి తారాస్థాయికి చేరింది రోజు రోజుకి వీటివల్ల ఆస్తి నష్టం పిల్లలకు గాయాలు వృద్ధులకు కు ప్రాణభయం పెరుగుతూనే ఉంది ఈ సమస్యను పరిష్కరించాల్సింది అధికారుల ప్రజా ప్రతినిధులు అని ఎదురుచూస్తున్న ప్రజలు గణపురం ప్రజల మనసు బాధిస్తుంది ప్రజల భద్రత విషయంలో ఎందుకు ముందుకు అధికారులు నాయకులు రారు అని ప్రశ్నిస్తున్న ప్రజలు. కుక్కలకు వింత రోగాలు సోకి అవి కరిస్తే ఏమౌతుంది అని భయాందోళనకుగురవుతున్నారు



ఇకనైనా ప్రజలకు కోతులు కుక్కల నుండి రక్షణ కల్పించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్న ప్రజలు.

# రాజీమార్గమే.. రాజమార్గం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి.సూర్య చంద్ర కళ**

**- జాతీయ లోక్ అదాలత్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలమేరకు శనివారం ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజీమార్గమే రాజా మార్గమని,ఈ జాతీయ లోక్ అదాలత్ లో, కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు.అలాగే లోక్ అదాలత్ తమ కేసులను రాజీ చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని అన్నారు.ఈ లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేసి 875 పెండింగ్ కేసులను పరిష్కరించారు. ఇందులో ఎంవిఓపి కేసులు (1),కాంపన్సేషన్ రూ. 15 లక్షలు,కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు (228), సివిల్ (2 ),సమ్మరీ ట్రయల్ కేసెస్ (639)రికవరి అమౌంట్ 6,95,800,అలాగే ప్రీ ట్లిగేషన్ బ్యాంకు కేసులు (21)బ్యాంకు రికవరీ రూ. 18,32,015 మొత్తం 875కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారసంస్థకార్యదర్శిటి. కన్నయ్యలాల్,ములుగుజిల్లాఅదనపు జూనియర్‌సివిల్‌జడ్జి,జి. జ్యోష్ణ,ఎన్. రవీందర్,డిఎస్పీ(ఎస్. డి. పి)మ



ులుగు,ఇ.కిషోర్ డిఎస్పీ(డిసిఆర్బీ) బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. హెచ్. వేణు గోపాలచారి,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.రుధిర, న్యాయవాదులు , వై.నర్సి రెడ్డి,ఏం.వినయ్ కుమార్, ఏం.వెంకటేశ్వరరావు ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , కన్నోజు సునీల్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,డి.సుధాకర్, మేకల మానస,బల్ల ప్రతాప్, అర్.రాజకుమార్,ఓ. రాజేందర్,విజయ్ కుమార్ , సిహెచ్.కావ్య,పోలీస్ అధికారులు,కోర్టు కానిస్టేబుల్స్ కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనేజర్స్ కాక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కాగార్ ను వెంటనే నిలిపివేయాలి

**-మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి-ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్.**

**బయ్యారం, జూన్ 14. ప్రజా జ్యోతి:** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) బయ్యారం మండల అధ్యక్షురాలు బోల్లం సోమక్క అధ్యక్షతన వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వుకే పద్మ మాట్లాడుతూ.అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళ జాతి కంపెనీలకు ఇవ్వటం కోసమే ఆదివాసీలను మావోయిస్టులను హతమార్చున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పేర్కొన్న హక్కులను కూడా అమలు చేయకుండా ప్రజాస్వామ్య హక్కులను కూడా అరించి వేస్తూ నిర్బంధకాండ ను ఉపయోగిస్తూ అమాయకులైన ఆదివాసుల పైన యుద్ధం చేస్తూ ఆదివాసుల మనుగడకు ప్రశ్నర్ధకం చేస్తూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్.ఎస్.ఎస్.బిజెపి మతోన్మాదమోడీ సర్కార్.అమిషాలు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులను కాపాడుతామని చెప్పినమాటలు ఆచారణకు నోచుకోవడం లేదని విమర్శించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వానికి చర్చలకు మేము సిద్ధమని లేఖలు రాసిన స్పందించకుండా మేధావులు ప్రజాస్వామ్యవాదులు పౌర హక్కుల సంఘాలు విజ్ఞప్తి చేసిన మోడీ సర్కార్ కు ఏమాత్రం పట్టించుకోకుండా వాటి గురించి



ఆలోచించకుండా ఇదేచగా నిర్బంధ కాండ ను ఉపయోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణన్ని నెలకొల్పుతోందని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఎన్కౌంటర్లకు స్వస్తి పలకాలనీ బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని వారుడిమాండ్ చేశారు. శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ జూన్ 17వ తారీకున హైదరాబాదులో జరుగు మహాధర్నాను జయప్రదం చేయవలసిందిగాఅన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ మండల ప్రధాన కార్యదర్శి చింతలక్ష్మి. సేగం సమ్మక్క. కొక్కు లక్ష్మి.పోలే బోయిన అనసూర్య.చందు విజయ.బౌరోజుగౌతమి. ముదిచెట్టి లక్ష్మి. సింగ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ రావుకు మెరుగైన వైద్యం అందించాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 14:** గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన నల్లబెల్లి దేవేందర్ రావు అనారోగ్యంతో దామెర క్రాస్ రోడ్డులోని అపోలో రీచ్ ఎన్ఎస్ ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి దేవేందర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేవేందర్ రావు ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య చికిత్స అందించేలా చూడాలని సూచించారు.

# కోట గుళ్ళు శిల్ప సంపద అద్భుతం

**మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్ -స్వామివారికి ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 14:** కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతమని మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్, అన్నారు. శనివారం ఆయన ఎన్ ఐ ఎ అధికారి, విశాల్ గౌతమ్ తో కలిసి కోటగుళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ అద్భుత శిల్ప సంపదని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తామని అన్నారు.

## సహచర విద్యార్థికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 14:** తమ సహచర విద్యార్థికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు.గణపురం మండల కేంద్రానికి చెందిన అంకం సరిత ప్రస్తుతం హనుమకొండ లో ఉంటున్నారు గణపురం జెడ్పీఎస్ఎస్ లో చదువుకున్న తోటి విద్యార్థిని విద్యార్థులు స్నేహితురాలు సరిత ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో సహచర పూర్వ విద్యార్థులురూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. స్నేహితురాలికి మేమున్నామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్ గిట్ల తిరుపతి పటేల్ దేవిశెట్టి రామ్ కోటయ్య పటేల్ పెద్దపల్లి రమణాచారి దొంగరి కరుణాకర్ గౌడ్ మాడుగుల లావణ్య రెడ్డి వల్లంపట్ల సంధ్య గొట్టేముక్కుల గీత పాలకుర్తి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా సారక శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవం

**బయ్యారం,,జూన్ 14. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా బయ్యారం మండల కేంద్రానికి చెందిన సారక శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సీపీఐ బయ్యారం మండల సభ సంతలాల్ పోడ్ తండాలో సిపిఐ పార్టీ మండల మహాసభలో ఆ పార్టీ కార్యాల



యంలో నిర్వహించారు.తనపై నమ్మకంతో మూడోసారి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి. రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

# నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

**– అధ్యక్షుడిగా తాటిపల్లి శివకుమార్ - ప్రధాన కార్యదర్శిగా భూపతి వీరన్న**

**నెక్కొండ (ప్రజాజ్యోతి) జూన్ 14ః**
వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మారం రాము జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి దేసూ లక్ష్మణ్, లసమక్షంలో ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికలను ఆర్యవైశ్య సీనియర్ నేతలు తాళ్లూరి వెంకటేశ్వర్లు, గన్ను సత్యం నంగునూరు శివయ్య, దొడ్డ విజయ్, తాళ్లూరు నరసింహ స్వామి, ల ఆధ్వర్యంలో జరగగ మండల కమిటీ అధ్యక్షుడిగా తాటిపల్లి శివకుమార్, నెక్కొండ, ఉపాధ్యక్షులు 1 వేంశెట్టి శ్రీహరి , పెద్ద కోరుపోలు, 2 మా శెట్టి యాదగిరి తోపనపల్లి, 3 కిరణ్ రెడ్లవాడ, ప్రధాన కార్యదర్శిగా భూపతి వీరన్న నెక్కొండ, సహాయ కార్యదర్శిగా బొల్లం యాకయ్య చిన్న కొరుపోలు, కోశాధికారిగా ఇమ్మడి శ్రీనివాస్ చంద్రుగొండ, మండల కార్యవర్గ సభ్యులుగా వేములపల్లి వీరన్న దీక్షకుంట, బెలిదే రమేష్ ముదిగొండ,





సమ్మయ్య గుండ్లపల్లి, గాందే కృష్ణమూర్తి బంజారా పల్లి, చిదురాల నరేష్ అలంకానిపేట, గంప కుమారయ్యా నాగారం, వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్ కార్యదర్శి భూపతి వీరన్న మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తామని మాకు బాధ్యతలు అప్పగించడంలో సహాయ సహకారాలు అందించిన పి ఎస్ సి ఎస్ చైర్మన్ మారం రాము,తాలూరి నర్సింహులు, దొడ్డ విజయ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాపైన నమ్మకాన్ని ఉంచిన అందరి ఆశీస్సులతో కమ్యూనిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో గన్ను కృష్ణ, తాలూరి లక్ష్మయ్య,, గన్ను రాము, డిష్ రాజు, దొడ్డ నగేష్, నంగునూరు వెంకన్న, అశోక్ ,తాలూరి కృష్ణ, మోహన్, బొల్లం చందు, ఇమ్మడి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం : దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ జూన్ 14 (ప్రజాజ్యోతి):**
నెక్కొండ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని నెక్కొండ పట్టణంలో మరియు గ్రామాలలో భూమి పూజ చేసి ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్. రామాలయ్య కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి. ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కృష్ణ. కుసుమ చెన్నకేశవులు. కొల్లి వెంకటసుబ్బారెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్. మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి. బొమ్మెర బోయిన రమేష్. ఎండి ఖలీల్ .దొడ్డ విజయ్. గుంటుపల్లి ప్రభాకర్ రావు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము. గంధం సుజాత రాజు. చల్ల పాపిరెడ్డి .షేక్ షబ్బీర్ .ఎండి అన్వర్. ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్. ఈదునూరి దిలీప్. సంగని వెంకన్న . ఈదునూరి ప్రభాకర్. వనం ఏకాంతం. తాళ్లపల్లి భాస్కర్ .కొత్తకొండ గణేష్. బండి శ్రీనివాస్. వడ్డే సూర్యనారాయణ. వడ్డే సంతోశ్. రావుల నరసింహారెడ్డి. కొంగర దినేష్. కక్కర్ల ఐలయ్య. దుర్గాల అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి మరో 1000ఇండ్లు

**- నిరుపేదలందరికీ ఇండ్లు అందిస్తాం..**

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**



**మరిపెడ,జూన్14(ప్రజాజ్యోతి)ః**
వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నియోజకవర్గానికి మరో 1000ఇండ్లు మంజూరు చేసిన హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.శనివారం ఆయన మరిపెడ మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. తొలుత వెంకటియతండాలో 14 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు పత్రాలు అందించి ఓ ఇంటికి భూమి పూజ చేయగా,అనంతరం యల్లంపేట పరిధిలోని లక్ష్మాతండాలో లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందించారు.అదే విధంగా మరిపెడ మునిసిపాలిటీలోని 9వ వార్డులో 8వ వార్డుకు చెందిన 12మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందించి రెండు ఇండ్లకు భూమి పూజ చేశారు.డిప్యూటీ స్పీకర్ గా నియామకమై తొలిసారిగా మండలానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపుగా 3000వేల ఇండ్లు మంజూరు చేయటం జరిగిందని, దాదాపు 2000పైచిలుకు ఇండ్లు నిర్మాణం ప్రారంభమైయ్యాయన్నారు. మిగిలిన లబ్ధిదారులు సైతం త్వరిత గతిన ఇండ్ల నిర్మాణం ప్రారంబించుకోవాలని,దీంతో రెండొ విడత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు వేగిరమవుతుందన్నారు. నియోజకవర్గానికి మరో వెయ్యి ఇండ్లు మంజూరయ్యాయని,అవి కూడా త్వరలోనే పట్టాలెక్కిస్తామన్నారు. లబ్ధిదారులు సంబంధిత అధికారులను సంప్రదించి రవాణ ఛార్జిలు పెట్టుకుని ఇసుకను ఫ్రీగా తరలించుకునే వెసులు బాటు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని,గత పాలకుల హయాంలో పేదలకు సముచిత స్థానం లభించలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. దశల వారీగా అర్హులందరికి నిబంధనలను అనుసరించి ఇండ్లు అందిస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిషలు పాటు పడుతున్న సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ప్రజలు బలపర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,కాలం రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకుల షేక్ అఫ్జల్,సయ్యద్ అఫ్సర్, నాయకులు కొండం దశరథ, కొంపెల్లి సురేందర్ రెడ్డి,గుండగాని వెంకన్న, కుడితి వెంకట్ రెడ్డి,లక్ష్మారెడ్డి, కారంపుడి ఉపేందర్,యల్లయ్య, ఉపేందర్,షేక్ యాకుబ్ జానీ,వెంకన్న, యువ నాయకులు వెంకన్న,శ్రీను, పరశురాములు,జాటోతు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలి

**శాయంపేట జూన్ 14 ప్రజా జ్యోతి :**
2025 వ సంవత్సరం వానా కాలానికి సంబంధించి రైతు భరోసా కోసం కొత్తగా పట్టా పాస్ బుక్కు పొందిన రైతులు మీయొక్క పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, మరియు మీ యొక్క బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ వెంటనే మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి గంగాజమున తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ ఈనెల 18 వరకు ఉంటుందని తెలిపారు. 18 వ తారీకు వరకే చివరి రోజు ఉన్నందున, రైతులు చివరి రోజు వరకు చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ పథకానికి జూన్ 5 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినటువంటి రైతులు అర్హులు అని తెలిపారు. ఒకవేళ ఇదివరకే రైతు భరోసా తీసుకుంటూ బ్యాంక్ అకౌంట్లో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే రైతులు కూడా వారి యొక్క బ్యాంక్ అకౌంట్ వివరాలతో మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

# తక్షణ సహాయం మహిళలకు రక్షణ సఖి సెంటర్ అవగాహన కార్యక్రమం

**– సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి**




**ఎల్కతుర్తి జూన్ 14 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం ఇంద్రానగర్ గ్రామం గ్రామపంచాయతీ లో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మేడం పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది. చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. సమస్య ఉన్నప్పుడు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది. ఈ సదస్సులో సఖి కేస్ వర్కర్ భారతి, జ్యోతి, సుమలత,రాధిక,ఎస్ హెచ్ జి మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర స్థాయి గౌరవం..

**తెలంగాణలో ద్వితీయ స్థానం..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 14, ప్రజాజ్యోతి**
ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లాకు అవార్డులు లభించాయి. ద
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలతో మమేకమై వారిని అభినందించారు. అనంతరం రక్తదానంలో ఉత్సాహాన్ని ప్రేరేపించిన వ్యక్తులు, సంస్థలు, మరియు ఉత్తమ రక్తదాతలను ప్రత్యేక అవార్డులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు రాష్ట్రంలో ద్వితీయ స్థానం అవార్డును జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సెక్రటరీ, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఇంచార్జ్ చైర్మన్, ఎం. దాన కిషోర్, ఐఏఎస్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, హనుమకొండ జిల్లా నుండి డా. పి. విజయచందర్ రెడ్డి, ఈ. వి. శ్రీనివాస్ రావు వివిధ జిల్లాల చైర్మన్లు, కన్వీనర్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ,అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# గోదాంల చుట్టూ సిసి రోడ్డు నిర్మించాలి

**లంక దాసరి అశోక్**





**పరకాల, జూన్ 14, ప్రజా జ్యోతి**
పరకాల వ్యవసాయ మార్కెట్ లో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన 5000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంక దాసరి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ లో ఉన్న గోదాంలోకి లారీలు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, వర్షాకాలంలో లోడ్ తో ఉన్న లారీలు బురదలో దిగబడడంతో అక్కడ నుండే గోదాం వరకు హమాలీలు బస్తాలు మోయాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోదాం చుట్టూ సిసి ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, ప్రధాన కార్యదర్శి నాగెల్లి శంకర్, కోగిల శంకరయ్య, రేణికుంట్ల రాజయ్య, కోడపాక ఐలయ్య, కోట యాదగిరి, బొట్ల భద్రయ్య, కోడపాక చిరంజీవి, శ్రీపతి రాజయ్య, శ్రీపతి కుమార్ స్వామి, కోగిల కైలాసం, జన్ను పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు మాని రక్తదానం చేయండి

**రక్తదానం చేసిన డిఎంహెచ్ ఓ డా. అప్పయ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 14, ప్రజా జ్యోతి**
రక్తదాన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రక్తదానం గురించి అపోహలు మాని ప్రతి ఒక్కరూ రక్తదానం ఒక అలవాటుగా మార్చుకోవాలని కోరారు. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని రక్త నిధుల నుండి అవసరమైన వారికి అత్యవసర సమయాల్లో మీరిచ్చే రక్తమే ఉపయోగపడుతుందని, ఒక ప్రాణిని కాపాడిన వారు అవుతారని గుర్తు చేశారు. రక్తదాన సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందించారు.

# బెస్ట్ వాయిస్ ఎడిటర్ ను పరామర్శించిన నాగుర్ల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 14, ప్రజాజ్యోతి**
బెస్ట్ వాయిస్ ఎడిటర్, ఆరె సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి కొడగాని మోహన్ రావు తల్లి కొడగాని అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా రాయపర్తి మండలం బంధంపల్లి లోని వారి నివాసానికి వెళ్ళి, వారిని, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇంగ్లే శివాజీ, భవన నిర్మాణ కమిటీ కోఆర్డినేటర్ కె ఎన్ రావు, జిల్లా కార్యదర్శి హింగే భాస్కర్, రమేష్, కిషన్ రావు, యాదగిరి, మల్లయ్య, దేవరావు, రాజేందర్, వీరేశం, రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటి

**పరకాల, జూన్ 14, ప్రజా జ్యోతి**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పరకాల డివిజన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ మేరకు శనివారం నూతన కమిటీని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి రాజు, అంతడుపుల శ్రీనివాస్‌లు ప్రకటించారు.టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులుగా కోగిల చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా చెరుపెల్లి సత్యం, చిట్టిరెడ్డి అజయ్ రెడ్డి, కార్యదర్శిగా కొల్లూరి ప్రేమ్ చంద్, కోశాధికారి గా సిలువేరు రాజు, సహాయ కార్యదర్శులు నాగెల్లి సంతోష్ , గిరబోయిన రాజు కార్య వర్గ సభ్యులుగా, దొమ్మటి అంబేద్కర్, ముక్కెర చిరంజీవి, చుక్క సతీష్, గొట్టె రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యద ర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారా నికి కృషిచేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.